www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 8 జూన్ 2024
5
తూర్పుగోదావరి



ముగిసిన 'పది' మూల్యాంకనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం




పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకనం శుక్రవారంతో ముగిసిందని డిఇఒ కె.వాసుదేవరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 145 మంది ఉపాధ్యాయులను ఈ స్పాట్‌కు నియమించామన్నారు. తొలిసారిగా గణితం పేపర్ వాల్యుయేషన్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారని, మిగిలిన సబ్జెక్టులకు ఇక్కడ మూల్యాంకనం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఇవిబిఎన్.నారాయణ మూల్యాంకన కేంద్రాన్ని పర్యవేక్షించారు.

అమాత్య రేసులో ఆశావహులు

▸ ఉమ్మడి జిల్లా నుంచి ఐదుగురు పోటీ
▸ పవన్ కల్యాణ్‌కు కీలక పదవి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మరికొద్ది రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. ఈసారి ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి రాష్ట్రవ్యాప్తంగా హవా సష్టించింది. 164 సీట్లను సాధించిన చంద్రబాబు నూతన ముఖ్యమంత్రిగా ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం 21 స్థానాలను కైవసం చేసుకున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కొందరు ఆ పార్టీ ఎంఎల్‌ఎలు అమాత్య పదవిపై ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా జిల్లాకు మూడు నుంచి నాలుగు మంత్రి పదవులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో నలుగురు మంత్రి పదవులు నిర్వర్తించారు. దీంతో కూటమి ప్రభుత్వంలో కాపు కోటా నుంచి ఇద్దరు ఎంఎల్‌ఎలుఎలాగైనా మంత్రి పదవులను దక్కించుకోవాలని చాపకింద నీరులా పావులు కదుపుతున్నారు.



బుచ్చియ్య చౌదరి
చినరాజప్ప
యనమల
పవన్‌కళ్యాణ్
జ్యోతుల నెహ్రూ

రాబోవు కొత్త ప్రభుత్వంలో ఎవరికి మంత్రి పదవులు దక్కుతాయోనని జిల్లాలో ప్రస్తుతం జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఇక్కడ కీలక నియోజవర్గాలైన పెద్దాపురం, జగ్గంపేట, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాల నుంచి ఇటీవల గెలుపొందిన ఎంఎల్‌ఎలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, సీనియర్ కోటాలో బుచ్చయ్య చౌదరి విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం. జిల్లాకు ముగ్గురు లేక నలుగురికి అమాత్య పదవి దక్కే అవకాశం ఉన్నట్లు వారి అనుచర వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సీనియర్ల జాబితాలో ఏడోసారి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజమండ్రి రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి అవకాశం కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. సీనియర్‌గా ఉన్న తనకు ఏనాడూ మంత్రి పదవి ఇవ్వలేదని గట్టిగా పట్టు పడుతున్నట్లు సమాచారం. మరోవైపు యనమల రామకృష్ణుడు టిడిపిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. తుని నుంచి ఆయన కుమార్తె ఇటీవల గెలుపొందడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో సీనియర్ నేత యనమలకు దాదాపుగా మంత్రి బెర్త్ ఖరారు అయినట్టేనని ప్రచారం జరుగుతోంది. కాపు కోటాలో మాజీ హోమ్ మంత్రి చినరాజప్పతో సహ మెట్టలో కీలకంగా బలమైన నేతగా వ్యవహరిస్తున్న జ్యోతుల నెహ్రూ మంత్రివర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక ప్రయత్నాలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు తమకు అవకాశం కల్పిస్తారని వారిద్దరూ ఎదురుచూస్తున్నారు.

చినరాజప్ప గత మూడు పర్యాయాలుగా పెద్దాపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వివాదరహితునిగా, సౌమ్యునిగా పేరున్న ఆయనకు 2014 ఎన్నికల్లో గెలవడంతో చంద్రబాబు మంత్రివర్గంలో కీలకమైన హోమ్ మంత్రి పదవి కట్టబెట్టారు. ఆ సమయంలో పెద్దాపురం నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేశారు. 2019 ఎన్నికల్లో కూడా తోట వాణిపై గెలుపొందారు. ఇప్పుడు వరుసగా మూడోసారి వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబుపై భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఆయనకు దాదాపుగా మంత్రి పదవి ఖాయమైందనే ప్రచారం గట్టిగానే జరుగుతోంది. మెట్టలో సీనియర్ నేతగా వ్యవహరిస్తున్న జ్యోతుల నెహ్రూకు కూడా మంత్రి పదవి దక్కి అవకాశం ఎక్కువగానే ఉందని ఆ పార్టీ శ్రేణులు, ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసి గెలుపొందడంలో కీలకపాత్ర వహించిన మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌ఎన్.వర్మ మంత్రి పదవి రేసులో ఉన్నట్లు ప్రచారం ఊపందుకుంది. వర్మకు ఎంఎల్‌సి పదవి కట్టబెట్టిన తర్వాత ఈ అవకాశం కల్పించేందుకు టిడిపి అధినేత చంద్రబాబు కూడా ఆయన పేరును పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది.

పవన్ కళ్యాణ్‌కు కీలక పదవి

కూటమి విజయానికి బాగా కృషి చేసిన పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు మంత్రివర్గంలో కీలక పదవిని ఇచ్చే అవకాశాలు ఉన్నాయని జనసేన పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఆయన స్థాయికి తగినట్లుగా ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు మరికొన్ని కీలక శాఖలను కట్టబెడితే బావుంటుందని ఆశిస్తున్నారు. రాజోలు ఎంఎల్‌ఎగా గెలుపొందిన దేవ వరప్రసాద్‌కు మంత్రి పదవి కోసం పవన్ కళ్యాణ్ పట్టుపట్టే అవకాశం కనిపిస్తోంది. ఆయన రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ అధికారి. జనసేన ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జనవాణి కార్యక్రమం పూర్తి బాధ్యతలు వరప్రసాద్ చూసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు కూడా ఎస్‌సి కోటాలో మంత్రి పదవి దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. జిల్లాలో అమాత్య పదవులు ఎవరెవరిని వరిస్తాయో వేచి చూడాలి.

వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

అధిక వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్, అగ్ని మాపక, వ్యవసాయం, మత్స్య, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలు, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఆమె జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గతంలో వచ్చిన వరదలు, వర్షాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి గట్లను వారంలోగా తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్న చెరువులను తనిఖీ చేయాలన్నారు. మరమ్మతు పనులు చేయాల్సి ఉంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కెనాల్ బండ్స్, గోదావరి పరివాహక ప్రాంతపు బండ్స్ తనిఖీలు నిర్వహించి మొదటి, రెండవ, మూడో ప్రమాద హెచ్చరికల నేపథ్యంలో ఆయా ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం కోసం ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, అగ్నిమాపక అధికారులు పూర్తిస్థాయి అనుబంధ పరికరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా బోట్స్ సిద్ధంగా ఉంచు కోవాలన్నారు. ఆమేరకు ముందస్తుగా ఎన్‌డిఆర్, ఎస్‌సిఆర్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పిహెచ్‌సిల్లో మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. శానిటేషన్ నిర్వహణా వ్యవస్థ పట్ల మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా నీటి శ్యాంపిల్స్ పరీక్షలు తక్షణం నిర్వహించాలన్నారు.

వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ అధికారులు రైతులను దష్టిలో ఉంచుకొని అధిక వర్షాల వల్ల ఎలాంటి నష్టం సంభవించకుండా ఆయా ప్రాంతాలను ముందుగానే గుర్తించి రైతులను అప్రమత్తం చేయాలన్నారు. అవసరం మేరకు ఆయా ప్రాంతాల్లో ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బలహీనమైన వంతెనలు, కల్వర్టులు ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.

బిచాన్ సైక్లోన్ వలన కోరుకొండ మండలం శ్రీరంగపట్నం ప్రాంతంలో బురద కాలువకు 8 గండ్లు పడ్డాయని వాటి మరమ్మతులకు రు. 25 లక్షలు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలను పంపామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తక్షణ పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. యా పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు. వెంకటనగరం, తొర్రిగడ్డ, చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతు పనులు చేపట్టి ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా సిద్ధం చేయాలన్నారు.

రాజమహేంద్రవరం నగరంలో లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడకుండా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆవ డ్రైన్ సమస్య లేకుండా సక్రమంగా మురుగు నీరు పారేలా చూడాలన్నారు. డివిజన్ స్థాయి అధికారులు మండల, గ్రామ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి అధిక వర్షాలు, వరదలు వంటి విపత్తుల ఏర్పడిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి డి.బాలశంకరరావు, జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, నగరపాలక సంస్థ ఎస్ఇ జి.పాండురంగారావు, అగ్నిమాపక అధికారి ఎం.మార్టిన్‌లూథర్‌కింగ్, ఆర్ అండ్ బి ఇఇ మధుసూదనరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎ.శ్రీనివాస రావు, ఇఇ ఆర్.కాశీవిశ్వేశ్వర రావు, రామకష్ణ, డిఇ రమేష్ బాబు, ఎఇలు ఆర్.సునీల్‌బాబు, ఎ.శివ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సేవకునిగా ఉంటా..

ఎంఎల్‌ఎ ముప్పిడి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు ఒక సేవకుడిగా సేవలు అందిస్తానని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు గ్రామదేవత కొవ్వూరమ్మ తల్లి ఆలయంలో ఆయన కూటమి నేతలతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టి, సారె చీరలు సమర్పించి మొక్కు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కొవ్వూరు నియోజవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తన విజయానికి కృషి చేసిన జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యక ్ర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా నేరుగా తనను కలవొచ్చన్నారు. రానున్న రోజుల్లో జరుగనున్న గోదావరి పుష్కరాలను కొవ్వూరులో ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, ఎం.శివరామ కృష్ణ, డి.రామకృష్ణ, ఎస్.చిన్ని, పొట్రు శ్రీనివాస్, వట్టికూటి వెంకటేశ్వరరావు, మద్దుల సత్యనారాయణ పాల్గొన్నారు.

4వ రోజుకు ఆశాల నిరసన దీక్ష

ప్రజాశక్తి - నల్లజర్ల

వేధింపులు ఆపాలని, సమస్యలు పరిష్కరించాలని పోతవరం ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పోసమ్మ మాట్లాడారు. పోతవరం -11 పరిధిలో పనిచేస్తున్న ఎఎన్‌ఎం జిఆర్‌ఎల్.దుర్గాదేవి, ఆశా వర్కర్ల పట్ల చాలా దుర్మార్గంగా ప్రవర్తిస్తూ మానసికంగా వేధిస్తుందన్నారు. ఆశాలను ప్రజల ముందు అవమాన పరుస్తూ కుటుంబ కలహాలను సైతం పెడుతుందన్నారు. ఎఎన్‌ఎం ప్రవర్తనలో నేటికీ ఎలాంటి మార్పు లేదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కష్టమొస్తే ఉన్నతాధికారులు పరిష్కరించట్లే దన్నారు. పైగా ఎఎన్‌ఎం దుర్గాదేవిని వెనకేసుకు రావడం శోచనీయమన్నారు. ఇటువంటి విధానంతో వ్యవస్థ ముందుకు నడవాలంటే కష్టతరమన్నారు. సమస్యను పరిష్కరించకుంటే జిల్లాలో ఆశా వర్కర్లందరూ విధులు బహిష్కరించి నిరసనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రత్నమాల, జయమ్మ, సరోజిని, దుర్గా దేవి, సుభద్ర కుమారి, మంగమ్మ, సౌదామణి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మానవహారంతో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

మోరంపూడి ఫ్లయ్ ఓవర్ శిలాఫలకం ధ్వంసం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం



శిలాఫలకాన్ని ధ్వంసం చేస్తున్న టిడిపి శ్రేణులు

మోరంపూడి ఫ్లయ్ ఓవర్ శిలాఫలకాన్ని టిడిపి శ్రేణులు ధ్వంసం చేశాయి. మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద గత ప్రభుత్వ హయాంలో ఈ పనులను ప్రారంభించారు. ఎన్నికల లోపు పూర్తి చేయాలని లక్ష్యం తీసుకున్నప్పటికీ ఆచరణలో పూర్తి చేయ లే క పో యిం ది. తాజాగా ఈ ఫ్లయ్ ఓవర్ నిర్మాణంపై రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి వాసు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో టిడిపి శ్రేణులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశాయి. మాజీ ఎంపి మార్గాని భరత్‌రామ్ ధ్వంసమైన శిలాఫలకాన్ని సందర్శించారు. టిడిపి తీరును తప్పుబపట్టారు. రాజమహేంద్రి సంస్కృతికి బిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ వాఖ్యలపై ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో స్పందించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం మాగంటి మురళీ మోహన్ ఎంతో కృషి చేశారని ఆయన పేరు లేకపోవడంతో తమ కార్యకర్తలు ఆవేదన చెందారని తెలిపారు. శిలాఫలకం నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో చేత్తో తోస్తే పడిపోయిందన్నారు.


డిసిహెచ్‌ఎస్‌ను కలిసిన ఉద్యోగుల ప్రతినిధులు

ప్రజాశక్తి - కడియం

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో తూర్పుగోదావరి జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి(డిసిహెచ్‌ఎస్)గా ఇటీవల నియమితులైన డాక్టర్ పద్మశ్రీ రాణిని ఎపి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైద్య సిబ్బంది ప్రధాన సమస్యలపై చర్చించామన్నారు. అలాగే సమస్యలను వివరిస్తూ రిప్రెజెంటేషన్ కూడా ఇచ్చామని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ తెలిపారు. సమస్యలపై డిసిహెచ్‌ఎస్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.ఆశీర్వాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రవికుమార్ తెలిపారు.

నిరుద్యోగం నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి



ఎంఎల్‌ఎ ముప్పిడితో జోడాల

మెగా డిఎస్‌సితో పాటూ ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ సమస్య నిర్మూలన జరిగేలా చూడాలని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావును కోరామని గోపాలపురం జెఎసి చైర్మన్ జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. విజయం సాధించిన ముప్పిడిని జెఎసి తరుపున శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశామని తెలిపారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపామన్నారు. జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ కలిసి ఉన్నత పనితీరు కనబరుస్తూ ప్రభుత్వానికి సహకారం అందిస్తామని ఎంఎల్‌ఎకి తెలిపామన్నారు. ఆయన్ని కలిసిన వారిలో సతీష్ కూడా ఉన్నారు.

మలేరియాను తరిమికొట్టాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తగిన జాగ్రత్తలు తీసుకుని మలేరియాను తరిమికొట్టాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర ఆర్‌ఎస్‌ఎస్‌వి.ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా శుక్రవారం మలేరియాపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. జూన్ 31 వరకూ మలేరియాపై వివిధ రూపాల్లో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వైద్యులు ప్రసాద్ తెలిపారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. మలేరియాకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు సిబ్బందికి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, ఆరోగ్య పర్యవేక్షకులు జిన్నూరి శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్.కుమారి, ఆరోగ్య సిబ్బంది, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల కోసం ప్రచారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలంటూ శుక్రవారం కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఉండ్రాజవరం, తాడిపర్రు, వెలగదుర్రు తదితర గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను కలిశారు. కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాల గురించి వివరించారు. ఎంపిసి, సిఇసి గ్రూపులకు సంబంధించి పూర్తి స్థాయిలో అధ్యాపకులు అందుబాటులో ఉన్నారన్నారు. పలువురు విద్యార్థుల నుంచి ప్రవేశ దరఖాస్తులు స్వీకరించినట్లు కళాశాల అధ్యాపకులు మాణిక్యాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఉదయభాస్కరరావు, ఎస్.శ్రీనివాస రావు, పి.నిరీక్షణరాజు, బి.పద్మజారాణి, జి.అజూబ, జి.మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన 'కుందుల'


ప్రజాశక్తి - పెరవలి



లోకేష్‌తో కుందుల వీరవెంకటసత్యనారాయణ

మండలంలో కూటమి అభ్యర్థి విజయం సాధించిన సందర్భంగా తీపర్రు గ్రామానికి చెందిన నిడదవోలు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీరవెంకటసత్య నారాయణ శుక్రవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎంఎల్‌ఎ నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



వేసవి శిక్షణా శిబిరాల ముగింపు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో వివిధ గ్రంథాలయాల్లో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. **రాజమహేంద్రవరం** సీతంపేట ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో మే 15 నుంచి ప్రారంభించిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఎపి పిఎం హైస్కూల్, సిజిటిఎం, తిరుమల హై స్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్, టౌన్ హై స్కూల్, ప్రగతి హై స్కూల్, శ్రీ నన్నయ్య హై స్కూల్ తదితర పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరాల్లో పాల్గొన్నారు. కథలు చెప్పడం, కథలు చదివించడం, తెలుగు వ్యాకరణ పద్యాలు, వేదిక్ మ్యాథ్‌మెటిక్స్, క్రాఫ్ట్ బొమ్మల తయారీ, ఇంగ్లీష్ గ్రామర్ వంటి వాటిపనై విద్యార్థులకు నిపుణులు శిక్షణ ఇచ్చారు. జెవివి జిల్లా అధ్యక్షుడు ఎం.మల్లికార్జునరావు, జె.లక్ష్మణ్, ఉపాధ్యాయుడు ఎం.రామ తులసి, ఎ.కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు జరిగాయి. ప్రతి వారం నేర్చుకున్న అంశాలపై పరీక్షలు, వ్యాసరచన, పాటలు, జికె పోటీలను నిర్వహించారు.

ముగింపు సభ విశ్రాంత గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. చక్కా తాతారావు, ఎం.మల్లికార్జునరావు, ఎ.కృష్ణశర్మ, లక్ష్మణ్, రామ తులసి పాల్గొన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ సీతంపేట గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరాలకు హాజరైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలని సూచించారు. చక్కా తాతారావు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయతాభావాన్ని కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను వివరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, డిక్షనరీలు, నోటు పుస్తకాలు అందించారు. మారిశెట్టి సత్యనారాయణ, చెక్కా తాతారావును సత్కరించారు.

చాగల్లు : చంద్రవరం శాఖ గ్రంథాలయంలో శిక్షణ శిబిరాలు శుక్రవారంతో ముగిశాయని గ్రంథాలయ అధికారి కె.సుమన్‌కుమార్ తెలిపారు. విద్యార్థులతో పెద్ద బాలశిక్షలో గల వివిధ అంశాలను చదివించామని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు ద్వారా కొత్త స్నేహితులు, కొత్త పుస్తకాలతో పరిచయం బాగుందని విద్యార్థులు తెలియజేశారుర. అనంతరం ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు గ్రంథాలయ అధికారి కె.సుమన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఎన్.గౌతమ్, ఆర్.సాయి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లజర్ల : దూబచర్ల గ్రామంలో పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ, లయన్స్ క్లబ్ దూబచర్ల ఆధ్వర్యంలో శ్రీ సంఘమిత్ర విద్యాలయలో శాప్ సహకారంతో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. యోగా గురువు రాజారావు



సీతంపేట గ్రంథాలయంలో ముగింపు సభలో విద్యార్థులతో అతిథులు

యోగా, చెస్ పోటీలు నిర్వహించారు. చెస్‌లో చోడిశెట్టి సచిన్, కాసాని రవిత్రేణి, మెట్టపల్లి సాయిలోకేష్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. యోగాలో కోమలి భాగ్యశ్రీ, కాసాని లావణ్య, కోమలి కృష్ణ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు పార్డ్ ఇండియా వారు జ్ఞాపికలను అందించారు. పార్డ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ముగింపు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు, పంచాయితీ కార్యదర్శి బి.రత్నం, సోమిసెట్టి వెంకట్రావు పాల్గొన్నారు.

తాళ్లపూడి : మండలంలోని గ్రంథాలయాల్లో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరాలు ముగిశాయి. చిన్నతనం నుంచి గ్రంథాలయాలను సందర్శిస్తూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. తాళ్లపూడి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లైబ్రేరియన్ నరేష్ మాట్లాడారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువుకోవాలన్నారు. గుండుబోగుల ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇన్‌ఛార్జి ఎంఇఒ ఆంజనేయులు, పోస్ట్‌మ్యాన్ నాగలింగం, పి.సత్యనారాయణ, ప్రకాష్, ఎం.సత్యనారాయణ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

కడియం : కడియం శాఖ గ్రంథాలంలో మే 15 నుంచి లైబ్రేరియన్ శ్రీదేవి నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి విశ్రాంత తెలుగు పండితులు, సినిమా పాటల రచయిత దేవరపు నీలకంఠం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. వివిధ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, శతక పద్యాలు, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను అందించారు. ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్‌కి అలవాటు పడకుండా పిల్లలు అందరూ పుస్తకాల బాట పట్టాలలన్నారు. గురువులను, తల్లి దండ్రులను, పెద్దలను గౌరవించాలన్నారు. జనగణమన ఆలపించి, వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పాఠకులు, సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



అధికారులు సీజ్ చేసిన పిడిఎస్ బియ్యం వాహనం

3,500 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-సామర్లకోట

ఉండూరు నుంచి వికె.రాయపురం గ్రామం వెళ్లే రోడ్డులో అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.5.09 లక్షలు విలువ జేసే 3,500 కిలోల పిడిఎస్ (రేషన్ బియ్యం) విజిలెన్స్ అధికారులు స్వాదినం చేసుకున్నారు. పిడిఎస్ బియ్యం తరలి వెళుతున్నట్టు వచ్చిన సమాచారంతో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో ఉండూరు -వికె రాయపురం రోడ్డులో వాహనాన్ని అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వాహనంలో 70 బస్తాలలో సుమారు 3,500 కిలోల పిడిఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు. పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు గ్రామానికి చెందిన బొజ్జ మణికంఠ సామర్లకోట మండల పరిసర గ్రామాల్లో రేషన్ కార్డుదారుల నుంచి కిలో బియ్యం ఒక్కింటికి రూ.20లు చొప్పున కొనుగోలు చేసి అదే బియ్యాన్ని సామర్లకోట పరిసర ప్రాంతాలోని పలు కోళ్ళ ఫారాలకు కిలో రూ.22లు చొప్పున విక్రయిస్తున్నట్టు అధికారులు చెప్పారు. సదరు పిడిఎస్ బియ్యంను అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేశారు. 6-ఎ కింద కేసు నమోదు చేశారు. తదుపరి వాహనాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి పిడిఎస్(రేషన్ బియ్యం) అక్రమ రవాణా చేస్తున్న బొజ్జా మణికంఠపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదుకు అధికారులు సిఫార్సు చేశారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు జగన్నాథరెడ్డి, నవీన్ కుమార్, జీవానందం, వీరబాబు, సిఎస్డిటి కీర్తి, రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులు పాల్గొన్నారు.

ఇఎల్ఎస్ఆర్‌ల సందర్శన

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ నగరంలోని ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లను నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు శుక్రవారం సందర్శించారు. ఎస్ఇ పి.సత్య కుమారి, ఇతర అధికారులతో కలిసి దుమ్మలపేట, సాంబమూర్తి నగర్, ఎఎంజి స్కూల్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన అక్కడి నీటి నమూనాలను పరిశీలించారు. కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీటి నాణ్యతపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన రిజర్వాయర్లను సందర్శించారు. క్లోరిన్ శాంపిల్స్‌ను పరిశీలించారు. నీటి నాణ్యతపై సంతప్తి వ్యక్తం చేశారు. వాల్ పిట్ వద్ద మీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఇఇ మాధవి, ఎఇ వై.నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

ఎంఎల్ఎలను కలిసిన కమిషనర్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు, రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీలను నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఇతర అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్నాధపురంలోని ఎంఎల్ఎ కార్యాలయంలో వనమాడిని, స్థానిక గొడారిగుంటలో పంతం నానాజీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఎంఎల్ఎలను కలిసిన వారిలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు, ఎస్ఇ పి.సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, డిసిపి హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, ఎంహెచ్ఒ డాక్టర్ పథ్వీచరణ్, స్మార్ట్ సిటీ ఎస్ఇ పి.వెంకటరావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజీనామా

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి పరాజయం పట్ల నైతిక బాధ్యత వహిస్తూ జిల్లా వైసిపి లీగల్ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అమలాపురానికి చెందిన న్యాయవాది కుడుపూడి అశోక్ పార్టీ సభ్యత్వానికి. పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం ఆయన విషయాన్ని విలేకరులకు తెలిపారు. పార్టీ అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్.జగన్‌కు, జిల్లా పార్టీ అధ్యక్షులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు, రాష్ట్ర పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు ఎం.మనోహర్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపినట్లు అశోక్ తెలిపారు.

మనుషుల అక్రమ రవాణా నేరం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

మనుషుల అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద నేరమని సిడిపిఒ డి.మమ్మీ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణాను అరికట్టడంపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం కొవ్వూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు ఎంతో మంది బాలికలకు అక్రమంగా రవాణా అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఉద్యోగం, సినిమా అవకాశాల పేరుతో మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ శ్రావ్యశృతి మాట్లాడుతూ మనుషుల అక్రమ రవాణా, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ 28 ఏళ్లుగా పద్మశ్రీ డాక్టర్ సునీతకృష్ణన్ ఆధ్వర్యంలో పోరాడుతుందన్నారు. ఇప్పటి వరకు 28,200 మంది అమ్మాయిలు, మహిళలను కాపాడారన్నారు. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాన్నారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరం అయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్‌లకి లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కో-ఆర్డినేటర్స్ శివ, సుప్రియ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'ఉపాధి'లో రూ.300 వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు



ఉపాధి కూలీలలో మాట్లాడుతున్న టేకుమూడి ఈశ్వరరావు

ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి మేట్లకు సెల్ ఫోన్లు, పారితోషికం ఇవ్వాలని ఉపాధి కూలీలకు ప్రతి ఒక్కరికీ రూ.300 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. సంఘం నాయకులు ఎం.తణుకు రాజు తదితరులతో కలిసి శుక్రవారం ఆయన జార్జిపేట, లచ్చిపాలెం, పెద బాపనపల్లి, తంగేటి పంపు తదితర గ్రామాల్లోని ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి వేతనదారులు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పినట్టుగా రూ.300 వేతనం రావడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోయిన తరుణంలో ప్రతి ఒక్కరికీ రూ.300 వేతనం రాకపోతే ఏ విధంగా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మేట్లను నియమించిందని, వారికి ఏ విధమైన పారితోషికం ఇవ్వకుండా సొంత సెల్‌ఫోన్ల ద్వారా ఫొటోలు పంపించాలని చెబుతున్నారన్నారు. ఉపాధి హామీ చట్టంలో కూలీలకు ఉపయోగపడే అనేక సదుపాయాలను తొలగించారని, వాటన్నింటినీ తిరిగి సాధించుకోవడం కోసం వేతనాలు పెంచుకోవడం కోసం ఉపాధి వేతన దారులు మేట్స్ ఐకమత్యంగా ఉద్యమాలు చేయాలని అన్నారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా పాలన

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నియోజకవర్గ ప్రజలు చాలా పెద్ద బాధ్యతలను తనకు అప్పగించారని, ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా అహర్నిశలు కషి చేస్తానని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. శుక్రవారం కాకినాడ గొడారిగుంటలోని తన స్వగృహంలో ఎన్నికల కౌంటింగ్ తర్వాత తొలిసారిగా కార్యకర్తలు, నాయకులను ఆయన కలిశారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు పూలగుచ్చాలు, శాలువాలు, గజమాలలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు ఆయనతో కేక్ కటింగ్ చేయించి గెలుపు ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు అత్యధిక భారీ మెజారిటీ ఇవ్వడంతో చాలా పెద్ద బాధ్యతగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వానికి 151 సీట్లతో ప్రజలు అతి పెద్ద బాధ్యత అప్పగిస్తే, అహంకారపూరితంగా వ్యవహరించారన్నారు. స్థానిక ఎన్నికల్లోనే వారి బండారం బయటపడిందని, కొన్నిచోట్ల ఎలక్షన్లు జరగనివ్వకుండా భయభ్రాంతులకు గురిచేసి రాజకీయం చేసేవారన్నారు.

జ్యోతుల నెహ్రూ గెలుపుతో మొక్కు

ప్రజాశక్తి-గండేపల్లి



తాలుభారం తూగుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

జ్యోతుల నెహ్రూ విజయం కోసం మల్లేపల్లి గ్రామంలోఉన్న అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో తులాభారం ఇస్తానని మల్లేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మొక్కుకున్నారు. శుక్రవారం జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు తులాభారం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దొమ్మ శ్రీను, మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు జ్యోతుల నెహ్రూ విజయం కోసం తులాభారం మొక్కుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్ మారిశెట్టి భద్రం, కుంచే రాజా, కంటిపూడి సత్తిబాబు, అడబాల ఆంజనేయులు, అడబాల భాస్కర్ రావు, దిడ్డి శ్రీను, కాటేపల్లి భద్రరావు, తెలగరెడ్డి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, రామకుర్తి నరసింహం, దార్లంక మాణిక్యం, బోండా శ్రీనుబాబు పాల్గొన్నారు.

'పిల్లి' దంపతులను సత్కరించిన నానాజీ

ప్రజాశక్తి -కరప



పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులను సత్కరిస్తున్న పంతం నానాజీ దంపతులు

టిడిపి కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులను కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ దంపతులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు గృహానికి వారు చేరుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నిస్వార్థంగా గెలుపునకు సహకరించిన పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులను పట్టు వస్త్రాలు అందించి శాలువాతో కుటుంబ సమేతంగా సత్కరించారు.

కూటమి విజయం పట్ల హర్షం

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని డిజె.పురంలో టిడిపి నేత పల్ల సూరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం బాణ సంచాలు కాల్చి కార్యకర్తలకు స్వీట్లు పంచారు. ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపల సత్యప్రభ ఆధ్వర్యంలో నియోజవర్గ అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. మండల కేంద్రమైన రౌతులపూడిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కుటమి విజయం పట్ల సంబరాలు జరుపుకున్నారు.

నెహ్రూకు అధికారుల అభినందన

ప్రజాశక్తి-జగ్గంపేట

జగ్గంపేట ఎంఎల్ఎగా ఎన్నికైన జ్యోతుల నెహ్రూకు పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. పెద్దాపురం ఆర్‌డిఒ సీతారామారావు నెహ్రుకు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దారు, మండల విద్యాశాఖ అధికారి, ఎఎన్ఎంలు, ఆశాలు, మీడియా సిబ్బంది నెహ్రూకు సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలి

ప్రజాశక్తి-కొత్తపేట

ఇటీవల డాక్టరేట్ సాధించిన సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు ఆకాంక్షించారు . గత నెల 25న అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ భారత కళారత్న అవార్డులును చెన్నైలో సుబ్బారావు అందుకున్న సంగతి తెలిసిందే. ఆ మేరకు సుబ్బారావును శుక్రవారం వాడపాలెం లోని శ్రీనివాస్ స్వగృహం వద్ద దుశ్శాలువా, పుష్పగుచ్ఛం తో సుబ్బారావును గౌరవించారు. కవిగా , రచయితగా, పౌరాణిక, సాంఘిక నటుడిగా, అధ్యాపకునిగా, పాత్రికేయుడిగా సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు

లోకేష్ ను కలిసిన యువ నాయకులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

టిడిపి యువ నాయకుడు మండలంలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన అల్లూరి విక్రమాదిత్య తూర్పుగోదావరి జిల్లా యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర తదితరులు మంగళగిరి ఎంఎల్ఎగా ఎన్నికైన టిడిపి యువ నాయకుడు నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన గహంలో శుక్రవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపామని విక్రమాదిత్య విలేకరులకు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేలా కృషి చేస్తామని లోకేష్‌కు తెలియజేసినట్లు చెప్పారు. వారితో పాటూ కూచిపూడి గణేష్ తదితరులు ఉన్నారు.



దాడిలో ధ్వంసమైన వర్మ కారు

మాజీ ఎంఎల్ఎ వర్మపై జనసైనికుల దాడి

ప్రజాశక్తి-పిఠాపురం

గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో టిడిపి మాజీ ఎమ్మెల్యే వర్మపై జనసైనికులు దాడికి పాల్పడ్డారు. గ్రామస్తులు, టిడిపి నాయకులు తెలిపిన వివరాలు ప్రకారం వన్నెపూడి వైసిపి సర్పంచ్ కందా సుబ్రహ్మణ్యం ఇంటికి శుక్రవారం మాజీ ఎంఎల్ఎ వర్మ వెళ్లారు. తిరిగి పయనమవుతున్న సమయంలో జనసైనికులు మూకుమ్మడిగా ఇటుకలు, సీసాలు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. పలువురు టిడిపి కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. వర్మ కారు అద్దాలు పగిలయి. టిడిపి కార్యకర్తలు వలయంగా ఏర్పడి వర్మను అక్కడి తప్పించారు. అనంతరం గొల్లప్రోలులోని ఆయన గెస్ట్ హౌస్ చేరుకున్నారు. దాడి విషయం తెలుసుకున్న పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు వర్మ అభిమానులు గెస్ట్ హౌస్‌కు భారీ స్థాయిలో చేరుకున్నారు. ఈ సందర్భంగా వర్మ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల పూర్తి అయిన ఆనంతరం ఎన్నికల్లో పాల్గొన్న కార్యకర్తలను కలవడం తన బాధ్యత అన్నారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.పాపారావు పిలుపు మేరకు పవన్‌తో కలిసి పని చేస్తానని గ్రామ సర్పంచ్ కందా సుబ్రమణ్యం తనకు వద్దకు వచ్చారన్నారు. ఓపెన్‌గా చేయలేను గానీ సహాయం చేస్తానన్నారని అలాగే సహాయం చేశారన్నారు. అధికారం కోసం ఈ మధ్యన టిడిపి నుంచి జనసేన పార్టీలో చేరిన జన సైనికులు ఈ దాడి చేశారన్నారు. దాడిపై టిడిపి నాయకులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.

దాడులు మా సంస్కృతి కాదు

మీడియా సమావేశంలో ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వాసు

తప్పులు చేయాలి, గత పాలకులపై దాడులతో విధ్వంసం చేయాలనే ఆలోచనలు తమకు లేవని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని ఎన్నికల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు కోట్ల ప్రజానీకం తమకు మద్దతుగా నిలిచారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెడతామన్నారు. రాష్ట్రానికి రాజధాని నిర్మిస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమాన్ని అమలు చేస్తామన్నారు. కేంద్రం రావాల్సినవి తీసుకొస్తామన్నారు. వైసిపి వారిపై దాడులు చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. అంత సమయం కూడా లేదన్నారు. మోరంపూడి ప్లై ఓవర్‌ను మంజూరు చేయించిన మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ పేరును ఈ ఐదేళ్లల్లో ఒక్కసారి కూడా ప్రస్తావించకపోవడంతో తమ నాయకులు, కార్యకర్తల్లో ఆవేదన, బాధ ఇప్పుడు బయటకు వస్తోందన్నారు. దాడులు చేయడానికి, ప్రతీకారాలు తీర్చుకోవడానికి తమకు సమయం లేదని, సమన్వయం పాటించాలని కూటమి నాయకులు, కార్యకర్తలను కోరామన్నారు. అనాలోచితంగా చేపట్టిన పనులన్నింటిని సరి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర కమిటీ కార్యదర్శి కిలపర్తి శ్రీనివాస్, బిసి సెల్ నగర అధ్యక్షులు బుడ్డిగ రవి తదితరులు పాల్గొన్నారు.



నానాజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం

ప్రజాశక్తి -కరప

ప్రజలు చాలా పెద్ద బాధ్యతలను నాకు అప్పగించారని, ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా అహర్నిశలు కషి చేస్తానని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. శుక్రవారం కాకినాడ గొడారిగుంటలో నానాజీ ఇంటి వద్ద ఎన్నికల కౌంటింగ్ తర్వాత తొలిసారిగా కార్యకర్తలు నాయకులను ఆయన కలిశారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు పూలగుచ్చాలు, శాలువాలు, గజమాలలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.



బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

పరిమి బాబును కలిసిన వెలుగు సిబ్బంది

ప్రజాశక్తి-గండేపల్లి

సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి బాబును శుక్రవారం వెలుగు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం యానిమేటర్స్, అంగన్‌వాడీ, తదితర ఉద్యోగస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తమకు సహకరించేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యానిమేటర్స్ పద్మ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పెడ ధోరణుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థి దశ నుంచీ ప్రతి ఒక్కరూ పెడధోరణుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వంశీ చెస్ట్ హాస్పిటల్ డాక్టర్ గోపీనాథ్ అన్నారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ దశలోనే విద్యార్థులు తమ లక్ష్యం నిర్దేశించుకోవాలన్నారు. నిత్యం సమాజంలో వస్తున్న పెడధోరణిల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సరైన మార్గంలో పయనించాలన్నారు. విద్యార్థి దశ నుండి ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. చదువులోనే ప్రశ్నలు ఉంటాయని, ఎప్పటికప్పుడు తెలియని అంశాలను తెలుసుకోవాలన్నారు.ప్రధానమైన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆరోగ్యవంతమైన భారతదేశం నిర్మాణంలో బాలలే ప్రధాన పాత్రధారులన్నారు. ఇంద్రపాలెం మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్తల జీవిత చరిత్రలను చిన్ననాటి నుంచీ చదవాలన్నారు. ఈ సభలో ఆరిఫ్ అలీ, కొల్లి దుర్గాప్రసాద్, జివివి.నాయకులు బి.అనంతరావు ప్రసంగించారు. ఈ సభలో చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్, కె.రవికుమార్, దుంగల పూజితా, సూర్యశ్రీ, శ్యామ్ కుమార్, సత్య, అంజలి, నేహా, తదితరులు పాల్గొన్నారు.

ఓటమితో ఆందోళన చెందాల్సిన పని లేదు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల్లో ఓటమి చెందటం వల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని మున్సిపల్ వైస్ చైర్మన్, నెక్కంటి సాయి ప్రసాద్ అన్నారు. శుక్రవారం గోలి వారి వీధిలోని ఆయన స్వగహంలో వైసిపి నాయకులు,కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పును సానుకూలంగా తీసుకుని కార్యకర్తలు అందరూ ప్రజల కోసం పనిచేద్దాం అన్నారు. ప్రతి వైసిపి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, విజ్జపు రాజశేఖర్, విడదాసరి రాజా, ఆరేళ్ల వీరరాఘవ, పెంటకోట సత్తిబాబు, వాసంశెట్టి గంగ,తాడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సాయి ప్రసాద్



శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న విజయ్ ప్రకాశ్

టిటి అంపైర్లకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఈ నెల 8వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే ఎంపైర్లకు శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఎంపైర్లకు శిక్షణా తరగతులు ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా ఇక్కడే నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా తరగతుల వల్ల టేబుల్ టెన్నిస్ పోటీలు సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. 25 మంది ఎంపైర్లు పాల్గొన్న ఈ శిక్షణా శిబిరంలో డిఎస్ఆర్.కుమార్, డివిఎస్‌వై.శర్మ, ఎవిఎస్ సింగరాజు శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం అంపైర్లకు పరీక్షలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎపిటిటిఎ జాయింట్ సెక్రెటరీ పి.వేణుగోపాల్ వందన సమర్పణ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నెహ్రూ

దాడులకు పాల్పడవద్దు : ఎంఎల్ఎ నెహ్రూ

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా దాడులకు పాల్పడవద్దని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ హితవు పలికారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలు వద్దని, ఎన్‌డిఎ నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు. ఢిల్లీలో ఎన్‌డిఎ సమావేశాలతో తీరిక లేకుండా ఉన్న తమ నాయకుడు చంద్రబాబు సూచనలతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు మనకు తిరుగులేని విజయాన్ని ఇచ్చారని కాబట్టి ఆనందంతో విజయోత్సవాలు జరుపుకోవాలే తప్ప భౌతిక దాడులు, ఆస్తులపై దాడులు చేయవద్దని చెప్పారు. గత ఐదేళ్లుగా వైసిపి చేసిన అరాచకాలకు ఫలితంగానే ప్రజలు ఇంతటి తీర్పునిచ్చారని కాబట్టి ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, వీరంరెడ్డి కాశిబాబు, గుడాల రాంబాబు, కాకిలేటి రాయుడు పాల్గొన్నారు.



గజమాలతో సత్యప్రభను అభినందిస్తున్న టిడిపి నాయకులు

సత్య ప్రభకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ నివాసానికి పెద్ద ఎత్తున ప్రజలు నాయకులు చేరుకుని అభినందిస్తున్నారు. ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్ బొద్దిరెడ్డి గోపి ఆధ్వర్యంలో వేలాదిగా అభిమానులు ప్రత్తిపాడు తరలి వెళ్లి గజమాలతో ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ తన విజయానికి పూర్తిగా సహకరించిన టిడిపి జనసేన బిజెపి నాయకులను, కార్యకర్తలను ప్రజలను ఎన్నటికీ మరువలేనన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, రాజమహేంద్రవరం

ఐ.ఏ.నెం.308/2024 లో ఏ.యస్.38/2022

బిట్వీన్ :

లాగు రాజశేఖర్ .... పిటీషనరు

మరియు

ద్వారంపూడి వీర రాఘవ రెడ్డి ...రెస్పాండెంటు

ఇందు మూలముగా తెలియచేయనది ఏమనగా పై నెంబరు గల ఐ.ఏ.నెం.308/2024 లో ఏ.యస్. 38/2022 నెంబరు గల అప్పీలు దావా పిటీషన్ (ఓ.యస్.నెం.252/2018 మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రామచంద్రాపురం, తూర్పు గోదావరి జిల్లా, కోర్టు నందు గల డిక్రీ సెట్ ఎసైడ్ చేయు నిమిత్తం) దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తము ది.18-06-2024వ తేదీకి వాయిదా వేసినారు మరియు ఆరోజు ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియచేయగోరతాం. లేనియెడల పిటీషనర్ల పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వులననుసరించి)

బి.జవహర్‌లాల్ డేవిడ్,
అడ్వకేట్,
డోరు నెం.30-6-31,
దుర్గా అగ్రహారం, విజయవాడ-2
సెల్ నెం : 9849803452

IN THE COURT OF HONOURABLE VII ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM

O.S NO: 418 /2023

Between:

State Bank of India, RASMEC & SARC, Rajahmundry Rep. by its Manager ...*Plaintiff*

VS

Banothu Ramesh Nayak ...*Defendant*

SUMMONS

To

Banothu Ramesh Nayak, S/o. Gabru Nayak, Hindu, Aged 33 years, D.NO: 73-7-5/3, Narayanapuram, RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs. 3,92,652/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 03-07-2024** for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

మహారాజశ్రీ అమలాపురం 2వ అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో

M.V.O.P. No. 66/2022

Between:

వాసంశెట్టి రోజా, W/o. late శ్రీనివాసరావు, హిందువు, హౌస్ వైఫ్, వయస్సు 26 సం11లు, డో.నెం. 7-74, ఓడలరేవు గ్రామం, అల్లవరం మండలం, డా11 బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా & 4 Others -పిటీషనర్లు

AND

R-3: బడే శ్రీను, S/o. late రాజారావు, హిందువు, వయస్సు 40 సం11లు, డ్రయివర్ ఆఫ్ AP 28 TD 4444, LVR ట్రావెల్, వెంటాప్రగడ గ్రామం, పెదపరుపూడి మండలం. *-3వ రెస్పాండెంటు*

రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది. **14-6-2024వ తేదీన ఉదయం 10.30 ని11లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి తమ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చు నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు. కావున 3వ రెస్పాండెంటు స్వయంగా గాని, వారి తరపున ప్లీడరు గాని పై తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వాని తరపు వాదనను దాఖలు చేయవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా యీ ప్రకటన ద్వారా తెలియపర్చుడమైనది.

పర్వతం సూర్యప్రకాశరావు
అడ్వకేటు, అమలాపురం
సెల్: 94406 94293